# Chapter 1 - ONE LINERS - Indian Polity

## చారిత్రక నేపథ్యం - ప్రాథమిక అంశాలు

- **రాజ్యాంగం (Constitution):** ఒక దేశం/రాజ్యం ప్రజల జీవన విధానాన్ని తెలిపే సర్వోన్నత చట్టం. Constitution అనే ఆంగ్ల పదం ఫ్రెంచ్ పదం నుండి పుట్టింది, దీని అర్థం 'ఏర్పరచు' (To Establish).
- **రాజ్యాంగతావాద పితామహుడు:** అరిస్టాటిల్ (తన 'Politics' గ్రంథంలో వివిధ రాజ్యాంగాలు, ప్రభుత్వాల వర్గీకరణను వివరించాడు).
- **ప్రపంచంలో మొట్టమొదటి, అతిచిన్న, అత్యంత ధృడమైన రాజ్యాంగం:** అమెరికా రాజ్యాంగం.
- **ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం:** భారత రాజ్యాంగం.
- **అలిఖిత రాజ్యాంగం ఉన్న దేశం:** బ్రిటన్.
- **ఈస్ట్ ఇండియా కంపెనీ (EIC) ఏర్పాటు:** క్రీ.శ. 1600లో ఒకటవ ఎలిజబెత్ రాణి చార్టర్ చట్టం ద్వారా (చార్టర్ అనగా ఒప్పందం).

## ఈస్టిండియా కంపెనీ చట్టాలు (1773-1858)

### 1. రెగ్యులేటింగ్ చట్టం (1773):

- **రూపొందించిన కమిటీ:** లార్డ్ జాన్ బుర్గోయిన్ పార్లమెంటరీ రహస్య కమిటీ. ప్రవేశపెట్టిన ప్రధాని - లార్డ్ నార్త్.
- **భారతదేశపు మొట్టమొదటి లిఖిత చట్టం:** రెగ్యులేటింగ్ చట్టం (భారతదేశంలో కేంద్రీకృత పాలనకు పునాది).
- **పదవి మార్పు:** 'బెంగాల్ గవర్నర్' హోదా 'గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్' గా మార్చబడింది.
- **మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్:** వారెన్ హేస్టింగ్స్.
- **కార్యనిర్వాహక మండలి:** గవర్నర్ జనరల్ కు సహాయంగా 4 సభ్యులతో ఏర్పాటు (ఫిలిప్ ఫ్రాన్సిస్, రిచర్డ్ బార్వెల్, జాన్ క్లావెరింగ్, జార్జ్ మాన్సన్).
- **సుప్రీంకోర్టు ఏర్పాటు:** 1774లో కలకత్తాలోని ఫోర్టు విలియంలో (1 ప్రధాన + 3 ఇతర న్యాయమూర్తులు).
- **మొదటి ప్రధాన న్యాయమూర్తి:** సర్ ఎలిజా ఇంపే. (ఇతరులు: జాన్ హైడ్, రాబర్ట్ ఛాంబర్స్, స్టీఫెన్ సీజర్ లేమైస్టర్). ఇంగ్లాండ్ లోని ప్రివీ కౌన్సిల్ కు అప్పీలు చేసుకునే అవకాశం.
- **గవర్నింగ్ బాడీ:** కంపెనీ వ్యవహారాలను బ్రిటన్ కు తెలపడానికి 'కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్' ఏర్పాటు.
- **గుత్తాధిపత్యం:** కంపెనీకి 20 ఏళ్ల వ్యాపార గుత్తాధిపత్యం కల్పించారు, అధికారుల ప్రైవేటు వ్యాపారాలు, లంచాలు నిషేధించారు.

### 2. సవరణ చట్టం (1781):

- **ఉద్దేశ్యం:** 1773 చట్టంలోని లోపాలను సవరించడం. దీనిని 'ఆక్ట్ ఆఫ్ సెటిల్మెంట్' అని కూడా అంటారు.

### 3. పిట్స్ ఇండియా చట్టం (1784):

- **ప్రతిపాదించినది:** అప్పటి బ్రిటీష్ ప్రధాని విలియం పిట్.
- **ద్వంద్వ పాలన (Dual System):** కంపెనీ రాజకీయ విధులకు 'బోర్డ్ ఆఫ్ కంట్రోల్', వాణిజ్య విధులకు 'కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్' ఏర్పాటు.
- **కౌన్సిల్ సభ్యుల సంఖ్య:** కార్యనిర్వహణ మండలి సభ్యుల సంఖ్య 4 నుండి 3 కి తగ్గింపు.
- **నూతన పదం:** మొదటిసారిగా 'బ్రిటీష్ పాలిత ప్రాంతాలు' అనే పదం ప్రస్తావన.

- **విమర్శ:** భారతదేశంలో కొల్లగొట్టిన ధనాన్ని పంచుకోవడానికి చేసిన చట్టంగా కార్ల్ మార్క్స్ & ఫ్రెడరిక్ ఏంగెల్స్ విమర్శించారు.

### 4. చార్టర్ చట్టం (1793):

- **గవర్నర్ జనరల్:** ఈ చట్టం చేసేనాటికి ఉన్నది కారన్ వాలీస్. కంపెనీ గుత్తాధిపత్యం మరో 20 ఏళ్లు పొడిగింపు.
- **వీటో అధికారం:** గవర్నర్ జనరల్ కు కౌన్సిల్ తీర్మానాలపై వీటో అధికారం ఇచ్చారు.
- **మున్సిపాలిటీలు:** మున్సిపాలిటీలకు చట్టబద్ధత. (ఇండియాలో మొదటి మున్సిపాలిటీ - మద్రాస్).

### 5. చార్టర్ చట్టం (1813):

- **గుత్తాధిపత్యం రద్దు:** తేయాకు, చైనాతో వ్యాపారం మినహా మిగిలిన వస్తువుల వ్యాపారంలో కంపెనీ ఏకస్వామ్యం రద్దు.
- **విద్యా నిధి:** భారతీయుల విద్యాభివృద్ధికి ఏటా లక్ష రూపాయల నిధి ఏర్పాటు.
- **మత ప్రచారం:** క్రైస్తవ మిషనరీలకు భారత్ లోకి అనుమతి. స్థానిక సంస్థలకు పన్నులు విధించే అధికారం.

### 6. చార్టర్ చట్టం (1833):

- **పదవి మార్పు:** 'బెంగాల్ గవర్నర్ జనరల్' హోదా 'గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా'గా మార్పు (కేంద్రీకృత పాలనకు చివరి దశ).
- **మొదటి భారత గవర్నర్ జనరల్:** విలియం బెంటింక్.
- **శాసనాధికారాలు:** బాంబే, మద్రాస్ గవర్నర్ల శాసనాధికారాలు తొలగించి భారత గవర్నర్ జనరల్ కు అప్పగింత. ఈ చట్టం ముందున్న శాసనాలను 'రెగ్యులేషన్స్' అని, తర్వాత వాటిని 'ఆక్ట్స్' అని అన్నారు.
- **పూర్తి రద్దు:** తేయాకు, చైనాతో వ్యాపారంపై కూడా కంపెనీ గుత్తాధిపత్యం రద్దు.
- **న్యాయ సభ్యుడు:** కౌన్సిల్ లో మొదటి 'న్యాయ సభ్యుడిగా' (లా మెంబర్) మరియు మొదటి లా కమీషన్ ఛైర్మన్ గా 'లార్డ్ మెకాలే' నియామకం.

TelanganaWEB

### 7. చార్టర్ చట్టం (1853):

- **ప్రత్యేకత:** చార్టర్ చట్టాలలో ఇది చిట్టచివరిది మరియు అతి తక్కువ కాలం అమలులో ఉన్నది.
- **విధుల విభజన:** గవర్నర్ జనరల్ కౌన్సిల్ శాసన, కార్యనిర్వాహక అధికారాలు మొదటిసారి వేరు చేయబడ్డాయి.
- **మినీ పార్లమెంట్:** శాసనాల కోసం 'ఇండియన్ (సెంట్రల్) లెజిస్లేటివ్ కౌన్సిల్' ఏర్పాటు (తొలిసారిగా ప్రాంతీయ ప్రాతినిధ్యం కల్పించారు).
- **సివిల్ సర్వీసెస్:** భారతీయులకు అవకాశం కల్పిస్తూ ఓపెన్ మెరిట్ సిస్టమ్ ప్రవేశపెట్టారు (1854 మెకాలే కమిటీ).
- **లా కమీషన్ చట్టాలు:** CPC (1859), IPC (1860), CrPC (1861).

## బ్రిటిష్ చక్రవర్తి పాలన (1858-1947) - కౌన్సిల్ మరియు భారత ప్రభుత్వ చట్టాలు

### 8. భారత ప్రభుత్వ చట్టం (1858):

- **నేపథ్యం:** 1857 సిపాయిల తిరుగుబాటు ఫలితంగా ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన రద్దు.
- **పదవి మార్పు:** 'భారత గవర్నర్ జనరల్' హోదాను 'వైశ్రాయ్ ఆఫ్ ఇండియా'గా మార్చారు. (మొదటి వైశ్రాయ్ - లార్డ్ చార్లెస్ కానింగ్).

- **కొత్త పదవి:** బ్రిటన్ మంత్రివర్గ హోదా కలిగిన 'భారత రాజ్యకార్యదర్శి' (సెక్రటరీ ఆఫ్ స్టేట్) పదవి సృష్టి. (మొదటి వ్యక్తి - చార్లెస్ వుడ్). ఇతనికి 15 మందితో సలహా మండలి ఏర్పాటు.
- **ముగింపు:** బోర్డ్ ఆఫ్ కంట్రోల్, కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్ వ్యవస్థల రద్దుతో ద్వంద్వ పాలనకు ముగింపు.
- **వ్యాఖ్యలు:** విక్టోరియా మహారాణి దీనిని 'మాగ్నకార్టా' అని, మెకాలే "ప్రాజ్ఞ నిరంకుశత్వాన్ని నెలకొల్పే చట్టం" అని వర్ణించారు. కేంద్రీకృత పాలన క్రమానుగత శ్రేణి (రాణి -> పార్లమెంట్ -> కార్యదర్శి -> వైశ్రాయ్) మొదలైంది.

### 9. కౌన్సిల్ చట్టం (1861):

- **ప్రాతినిధ్యం:** శాసన నిర్మాణంలో తొలిసారి భారతీయులకు చోటు (కానింగ్ నామినేట్ చేసినవారు: బెనారస్ రాజు, పాటియాల మహారాజు, సర్ దినకర్ రావు).
- **వికేంద్రీకరణ నాంది:** బొంబాయి, మద్రాస్ ప్రెసిడెన్సీలకు శాసనాధికారాలు పునరుద్ధరణ.
- **ఆర్డినెన్స్:** అత్యవసర పరిస్థితుల్లో 6 నెలల గడువు గల ఆర్డినెన్స్ జారీ చేసే అధికారం వైశ్రాయ్ కు కల్పించారు.
- **పోర్ట్ ఫోలియో:** 1859 నాటి లార్డ్ కానింగ్ పోర్ట్ ఫోలియో (మంత్రిత్వ శాఖల కేటాయింపు) పద్ధతికి చట్టబద్ధత.
- **హైకోర్టులు:** 1862లో కలకత్తా, మద్రాస్, బొంబాయిలలో (1866లో అలహాబాద్ లో) హైకోర్టుల ఏర్పాటు. బడ్జెట్ **ప్రవేశం.**

### 10. కౌన్సిల్ చట్టం (1892):

- **సభ్యుల పెంపు:** కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లో అనధికార సభ్యుల సంఖ్య పెంచారు. 'ఎన్నిక' అనే పదం వాడకుండా పరోక్ష పద్ధతిలో నింపారు.
- **అధికారాలు:** బడ్జెట్ పై మాట్లాడే, ముందస్తు అనుమతితో ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడిగే అవకాశం కల్పించారు.
- **బ్రిటీష్ పార్లమెంట్ కు ఎన్నికైన తొలి భారతీయుడు:** దాదాభాయి నౌరోజీ. సివిల్స్ వయోపరిమితి 24 ఏళ్లకు పెంపు.

TelanganaWEB

### 11. కౌన్సిల్ చట్టం (1909) / మింటో-మార్లే సంస్కరణలు:

- **పేరు:** భారత రాజ్యకార్యదర్శి మార్లే, వైశ్రాయ్ మింటో పేర్ల మీద వచ్చింది.
- **సభ్యత్వం:** వైశ్రాయ్ కార్యనిర్వాహక కౌన్సిల్ లో తొలిసారి భారతీయుడికి సభ్యత్వం (మొదటి వ్యక్తి: సత్యేంద్ర ప్రసాద్ సిన్హా - లా మెంబర్).
- **ఎన్నికలు:** విచక్షణాత్మక ఓటింగ్ తో భారత్ లో ప్రత్యక్ష ఎన్నికలు ప్రారంభం.
- **కమ్యూనల్ రంగాలు:** ముస్లింలకు ప్రత్యేక నియోజక గణాల ఏర్పాటు. 'మత నియోజక గణాల పితామహుడు' - లార్డ్ మింటో.
- **విమర్శలు:** హిందూ-ముస్లింల మధ్య వేర్పాటు బీజాలు (నెహ్రూ), మతతత్వాన్ని శాసనం చేసినట్లుగా, "అసలు కన్నా నీడను మిగిల్చింది" అని విమర్శలు.

### 12. భారత ప్రభుత్వ చట్టం (1919) / మాంటేగ్-ఛెమ్స్ఫర్డ్ సంస్కరణలు:

- **రాష్ట్రాల్లో ద్వంద్వ పాలన:** రాష్ట్ర పాలనాంశాలను 'ట్రాన్స్ఫర్డ్' (22 అంశాలు-మంత్రులకు బాధ్యత), 'రిజర్వ్' (28 అంశాలు-గవర్నర్ కు బాధ్యత) గా విభజించారు. (ఇది దూషణపదంగా మారిందని హార్ కోర్ట్ బట్లర్ విమర్శ).
- **కేంద్రంలో ద్విసభలు:** మొదటిసారి కేంద్రంలో ద్విసభా పద్ధతి (ఎగువసభ - కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్, దిగువసభ - సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ).
- **మొదటి సభాపతులు:** ఎగువ సభకు - సర్ ఫ్రెడరిక్ వైట్, దిగువ సభకు - విఠల్భాయ్ పటేల్ (ఉపాధ్యక్షుడు-సచ్చిదానంద సిన్హా).

- **ఓటు హక్కు విస్తరణ:** ఆస్తి, పన్ను, విద్య ప్రాతిపదికన పరిమిత ఓటు హక్కు. మత ప్రాతినిధ్యాన్ని సిక్కులు, క్రిస్టియన్లు, ఆంగ్లో ఇండియన్లకు విస్తరించారు.
- **బడ్జెట్:** కేంద్ర బడ్జెట్ నుంచి రాష్ట్ర బడ్జెట్ వేరు చేశారు. 1921లో అక్వర్త్ కమిటీ సూచనతో సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్ వేరు చేశారు.
- **కొత్త సంస్థలు:** ప్రభుత్వ ఖాతాల సంఘం (PAC-1921), ఛాంబర్ ఆఫ్ ప్రిన్సెస్, కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (1926-లీ కమిషన్ సూచనతో), లండన్ లో భారత హై కమిషనర్ పదవి ఏర్పాటు.
- **వ్యాఖ్యలు:** 'సూర్యుడు లేని ఉదయంగా' - బాలగంగాధర్ తిలక్. 'స్వీకరించకూడని సంస్కరణలు' - అనిబిసెంట్.

### 13. సైమన్ కమీషన్ (1927):

- **ఏర్పాటు:** 1919 చట్టం సమీక్షకు సర్ జాన్ సైమన్ అధ్యక్షతన 7 గురు సభ్యులతో (అందరూ ఆంగ్లేయులే - అందుకే 'వైట్ కమిషన్') బ్రిటన్ ప్రధాని బాల్విన్ నియమించాడు. (India Statutory Commission).
- **సిఫార్సులు:** ద్విసభల కొనసాగింపు, ద్వంద్వ పాలన రద్దు చేసి రాష్ట్రాల్లో బాధ్యతాయుత ప్రభుత్వాలు, బర్మాను భారత్ నుంచి, సింధ్ ను బొంబాయి నుంచి వేరు చేయడం.
- **వ్యాఖ్య:** 'పుండుపైన కారం చల్లినట్లుంది' - అనీబిసెంట్.

### 14. నెహ్రూ రిపోర్ట్ (1928):

- **నేపథ్యం:** బిర్కెన్హెడ్ సవాలు మేరకు, మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన ఏర్పడిన రాజ్యాంగ రచన ఉపసంఘం నివేదిక.
- **డిమాండ్లు:** స్వయం ప్రతిపత్తి (Dominion Status), సమాఖ్య విధానం, భాషాప్రయుక్త రాష్ట్రాలు, ద్విసభా విధానం, వయోజన ఓటుహక్కు, 19 ప్రాథమిక హక్కులు. ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలను వ్యతిరేకించింది.

TelanganaWEB

### 15. దీపావళి ప్రకటన (1929):

- వైస్రాయి లార్డ్ ఇర్విన్ భవిష్యత్తులో స్వయం ప్రతిపత్తి, ఏకాభిప్రాయం కోసం లండన్ లో రౌండ్ టేబుల్ సమావేశాల నిర్వహణపై చేసిన ప్రకటన.

### 16. రౌండ్ టేబుల్ సమావేశాలు (1930-1932):

- **మొదటి సమావేశం (1930):** రామ్ సే మెక్ డొనాల్డ్ అధ్యక్షతన. కాంగ్రెస్ బహిష్కరించింది.
- **గాంధీ - ఇర్విన్ ఒప్పందం (1931):** కాంగ్రెస్ ను 2వ సమావేశానికి ఒప్పించేందుకు సర్ తేజ్ బహదూర్, జయకర్ ల మధ్యవర్తిత్వంతో కుదిరిన ఒప్పందం (ఢిల్లీ ఒడంబడిక).
- **రెండవ సమావేశం (1931):** కాంగ్రెస్ తరపున ఏకైక ప్రతినిధిగా గాంధీజీ హాజరు. ప్రత్యేక నియోజకవర్గాలపై గాంధీ, అంబేద్కర్ మధ్య ఘర్షణతో గాంధీ బహిష్కరణ.
- **కమ్యూనల్ అవార్డు & పూనా ప్యాక్ట్ (1932):** రామ్ సే మెక్ డొనాల్డ్ దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ప్రకటిస్తే (కమ్యూనల్ అవార్డు), గాంధీ నిరాహారదీక్ష చేశారు. మాలవ్య, రాజాజీల చొరవతో 'పూనా ఒప్పందం' కుదిరింది. (దీంతో దళితులకు 71 స్థానాల బదులు 147 సాధారణ స్థానాలు కేటాయించారు).
- **మూడవ సమావేశం (1932):** కాంగ్రెస్ పాల్గొనలేదు.
- **నోట్:** 3 సమావేశాలకు హాజరైనది - బి.ఆర్. అంబేద్కర్, మహ్మద్ అలీ జిన్నా.

### 17. భారత ప్రభుత్వ చట్టం (1935):

- **ప్రాముఖ్యత:** అతిపెద్ద చట్టం. భారత రాజ్యాంగానికి నమూనా, నకలు లేదా మాతృక (Photo Copy). 321 ప్రకరణలు, 10 షెడ్యూల్స్. (లిన్లిత్ గో జాయింట్ సెలెక్ట్ కమిటీ రిపోర్ట్ ఆధారం).
- **సమాఖ్య వ్యవస్థ:** కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలు (59, 54, 36 అంశాలు) విభజన. అవశిష్ట అధికారాలు వైశ్రాయ్ కి. స్వదేశీ సంస్థానాలు చేరకపోవడంతో సమాఖ్య అమలుకాలేదు.
- **కేంద్రంలో ద్వంద్వ పాలన:** రాష్ట్రాల్లో ద్వంద్వ పాలన రద్దు చేసి, కేంద్రంలో ప్రవేశపెట్టారు (కానీ అమలు కాలేదు).
- **రాష్ట్రాల్లో స్వయం ప్రతిపత్తి:** రాష్ట్రాల్లో బాధ్యతాయుత ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. 11 ప్రావిన్సుల్లో 6 చోట్ల (మద్రాస్, బాంబే, బెంగాల్, బీహార్, అస్సాం, యునైటెడ్ ప్రావిన్స్) ద్విసభా విధానం.
- **మార్పులు:** ఓటు హక్కు 3% నుంచి 10% కు పెంపు. ఒరిస్సా, సింధ్ (1936) నూతన రాష్ట్రాల ఏర్పాటు. 1937లో బర్మా విభజన.
- **కొత్త సంస్థలు:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI-1935), ఫెడరల్ కోర్టు (1937), ఫెడరల్, రాష్ట్ర మరియు జాయింట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్లు.
- **విమర్శలు:** 'ఇంజన్ లేకుండా గట్టి బ్రేకులున్న యంత్రం' (నెహ్రూ). 'లోపల మొత్తం శూన్యం' (మాలవ్య). **'పూర్తిగా పిచ్చిది' (జిన్నా). 'పొట్టి మనుషులు కట్టిన కట్టడం' (చర్చిల్).**

## 18. స్వాతంత్ర్యానికి దారితీసిన పరిణామాలు (1940-1947):

- **ఆగస్టు ప్రతిపాదన (1940):** లార్డ్ లిన్లిత్ గో అధినివేశ ప్రతిపత్తి ఇస్తామన్నాడు. కాంగ్రెస్ తిరస్కరించింది. 'తలుపుకు కొట్టిన మేకులా మృతప్రాయమైనది' (నెహ్రూ), 'రొట్టె ముక్క అడిగితే రాయి ఇచ్చాడు' (గాంధీ).
- **క్రిప్స్ రాయబారం (1942):** అధినివేశ ప్రతిపత్తితో పాటు కామన్వెల్త్ నుంచి విడిపోయే హక్కు ఇస్తామంది. దీన్ని 'దివాళా తీస్తున్న బ్యాంక్ ముందస్తు తేదీ వేసిన చెక్కు' అని గాంధీ విమర్శించారు.
- **రాజాజీ ఫార్ములా (1944):** కాంగ్రెస్, లీగ్ ల మధ్య ప్రతిష్టంభన తొలగించడానికి సి. రాజగోపాలచారి 'The Way Out' ప్రణాళిక (గాంధీ యొక్క "Conscience Keeper").
- **వేవెల్ ప్రణాళిక (1945):** సిమ్లా సమావేశంలో వైశ్రాయ్ వేవెల్ 14 సభ్యుల్లో 13 మంది భారతీయులతో కూడిన కౌన్సిల్ కు ప్రతిపాదించాడు. (లీగ్ మొండిపట్టుతో విఫలం).
- **క్యాబినెట్ మిషన్ ప్లాన్ (1946):** ప్రధాని అట్లీ పంపిన రాయబారం (లార్డ్ పెథిక్స్ లారెన్స్, క్రిప్స్, అలెగ్జాండర్). అఖిల భారత సమాఖ్యకు మద్దతు, పాకిస్థాన్ డిమాండ్ తిరస్కరణ. రాజ్యాంగ పరిషత్, తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు సూచన.
- **తాత్కాలిక ప్రభుత్వం (1946):** సెప్టెంబర్ 2న వేవెల్ అధ్యక్షతన, జవహర్లాల్ నెహ్రూ ఉపాధ్యక్షుడిగా 14 మందితో ఏర్పడింది. (తరువాత ముస్లింలీగ్ చేరింది - లియాఖత్ అలీఖాన్ కు ఆర్థిక శాఖ).
- **అట్లీ ప్రకటన (1947):** 1948 జూన్ 30 లోగా భారత్ నుండి వైదొలుగుతామని 1947 ఫిబ్రవరి 20న ప్రధాని అట్లీ ప్రకటన.
- **మౌంట్ బాటన్ ప్లాన్ (1947 జూన్ 3):** సయోధ్య కుదరకపోవడంతో దేశ విభజన అనివార్యమని, ఇండియా - పాకిస్థాన్ గా విభజించే ప్రణాళిక. సరిహద్దు సంఘాల ఏర్పాటు.
- **భారత స్వాతంత్ర్య చట్టం (1947):**
    - మౌంట్ బాటన్ ప్రణాళిక ఆధారంగా 1947 జులై 18న చట్టంగా మారింది (ఆగస్టు 15 నుండి అమలు).
    - రెండు దేశాల ఆవిర్భావం (ఆగస్టు 14 పాకిస్థాన్, ఆగస్టు 15 ఇండియా).
    - భారత రాజ్య కార్యదర్శి, వైశ్రాయ్ పదవులు రద్దు.
    - బ్రిటీష్ చక్రవర్తికి 'భారత చక్రవర్తి' బిరుదు రద్దు.
    - రాజ్యాంగ పరిషత్ దేశానికి తాత్కాలిక పార్లమెంట్ గా వ్యవహరిస్తుంది. కొత్త రాజ్యాంగం వచ్చే వరకు 1935 చట్టమే ఆధారం.

# Chapter 2 - భారత రాజ్యాంగ పరిషత్ - నేపథ్యం & ఏర్పాటు

## భారత రాజ్యాంగ పరిషత్ - నేపథ్యం & ఏర్పాటు

- రాజ్యాంగ పరిషత్ ఉండాలని 1934లో మొదటిసారి ప్రతిపాదించినది - **ఎం.ఎన్.రాయ్** (కమ్యూనిస్ట్ ఉద్యమ నేత).
- రాజ్యాంగ పరిషత్ కావాలని 1935లో అధికారికంగా డిమాండ్ చేసినది - **భారత జాతీయ కాంగ్రెస్**.
- వయోజన ఓటింగ్ ద్వారా రాజ్యాంగ పరిషత్ ఎన్నిక జరగాలని 1938లో ప్రకటించినది - **జవహర్లాల్ నెహ్రూ**.
- రాజ్యాంగ పరిషత్ డిమాండ్ ను బ్రిటీష్ ప్రభుత్వం అధికారికంగా అంగీకరించినది - **1940 'ఆగస్ట్ ఆఫర్'** ద్వారా.
- రాజ్యాంగ పరిషత్ ఏ పథకం ప్రకారం ఏర్పాటయింది - **1946 'క్యాబినెట్ మిషన్ ప్లాన్'**.
- రాజ్యాంగ పరిషత్ కు సీట్ల కేటాయింపు నిష్పత్తి - **దాదాపు ప్రతి 10 లక్షల జనాభాకు ఒక సభ్యుడు**.
- ప్రావిన్సుల శాసనసభ్యులచే సభ్యుల ఎన్నిక విధానం - **నైష్పత్తిక ప్రాతినిధ్య ఏక బదిలీ ఓటు విధానం** (పరోక్ష ఎన్నిక).
- స్వదేశీ సంస్థానాల ప్రతినిధుల ఎంపిక విధానం - ఆయా **సంస్థానాల అధిపతులచే నామినేట్** చేయబడతారు.

## సభ్యుల సంఖ్య & ఎన్నికల వివరాలు (1946)

- క్యాబినెట్ మిషన్ ప్రకారం మొత్తం సభ్యుల సంఖ్య - **389** (బ్రిటీష్ పాలిత ప్రాంతాలు-296, స్వదేశీ సంస్థానాలు-93).
- 296 బ్రిటీష్ ఇండియా సీట్లలో 11 రాష్ట్రాలకు కేటాయించినవి - **292**, చీఫ్ కమీషనర్ ప్రాంతాలకు కేటాయించినవి - **4** (ఢిల్లీ, కూర్గ్, బెలూచిస్తాన్, అజ్మీర్-మేర్వార).
- 1946 ఎన్నికలలో (296 స్థానాలకు) వివిధ పార్టీలు సాధించిన స్థానాలు: కాంగ్రెస్ - **208 (80%)**, ముస్లిం లీగ్ - **73**, స్వతంత్రులు - **8**.
- దేశ విభజన తర్వాత రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్య - **299కి తగ్గింది** (బ్రిటీష్ ఇండియా-229, సంస్థానాలు-70).
- 1947 డిసెంబర్ నాటికి అత్యధిక సభ్యులున్న రాష్ట్రాలు - **యునైటెడ్ ప్రావిన్సెస్ (55)**, **మద్రాస్ (49)**.
- వర్గాల వారీగా అత్యధిక ప్రాతినిధ్యం - **హిందువులు (163)**, ముస్లింలు (80), దళితులు (31).

## సభ్యులు - ముఖ్య వ్యక్తులు & మహిళలు

- రాజ్యాంగ పరిషత్ లో సభ్యత్వం లేని ముఖ్య నాయకులు - **మహాత్మాగాంధీ, మహ్మద్ అలీ జిన్నా**.
- పోటీ చేయకుండా నామినేట్ అయిన ముఖ్యులు - **సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాలస్వామి అయ్యంగార్**.
- దేశ విభజన వల్ల సభ్యత్వం కోల్పోయిన ఏకైక కమ్యూనిస్టు సభ్యుడు - **సోమ్నాథ్ లాహిరి (బెంగాల్)**.
- రాజ్యాంగ పరిషత్ ఎన్నికలలో ఓడిపోయి ఆ తర్వాత నామినేట్ అయిన వ్యక్తి - **శ్యామప్రసాద్ ముఖర్జీ**.
- రాజ్యాంగ పరిషత్ లో ఉన్న మొత్తం మహిళా సభ్యులు - **15 మంది**.
- తెలుగు రాష్ట్రాలకు చెందిన మహిళా సభ్యులు - **దుర్గాబాయ్ దేశముఖ్, సరోజిని నాయుడు**.
- ఎన్నికైన ఏకైక ముస్లిం మహిళ - **బేగం ఎయిజాజ్ రసూల్**.
- మద్రాస్ ప్రావిన్స్ నుండి ఎన్నికైన ముఖ్య తెలుగువారు - ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య, నీలం సంజీవరెడ్డి, ఎన్.జి.రంగా తదితరులు.
- డా. బి.ఆర్. అంబేద్కర్ ముందుగా తూర్పు బెంగాల్ (జేసోర్ ఖుల్నా) నుండి ఎన్నికై, విభజన తర్వాత **బాంబే రాష్ట్రం నుండి కాంగ్రెస్ టికెట్ పై** ఎం.ఆర్.జయకర్ రాజీనామా చేసిన ఖాళీలో ఎన్నికయ్యారు.

## సమావేశాలు & ముఖ్య తీర్మానాలు

- రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం జరిగిన తేదీ - **1946 డిసెంబర్ 9** (211 మంది హాజరు, 9 మంది మహిళలు).



TelanganaWEB

- మొదటి సమావేశానికి తాత్కాలిక అధ్యక్షుడు - **డా. సచ్చిదానంద సిన్హా** (ఉపాధ్యక్షుడు: ఫ్రాంక్ ఆంథోని).
- రాజ్యాంగ పరిషత్ శాశ్వత అధ్యక్షుడు - **డా. రాజేంద్రప్రసాద్** (1946 డిసెంబర్ 11న ఏకగ్రీవ ఎన్నిక).
- పరిషత్ కు ఇద్దరు శాశ్వత ఉపాధ్యక్షులు - **హెచ్.సి.ముఖర్జీ, వి.టి.కృష్ణమాచారి**.
- రాజ్యాంగ తాత్విక పునాది అయిన 'ఆశయాల తీర్మానం' (Objectives Resolution) ప్రవేశపెట్టినది - **జవహర్లాల్ నెహ్రూ** (1946 డిసెంబర్ 13న).
- ఆశయాల తీర్మానంను ఏకగ్రీవంగా ఆమోదించిన తేదీ - **1947 జనవరి 22**.
- రాజ్యాంగ పరిషత్ సెక్రటరీ & రిటర్నింగ్ అధికారి - **హెచ్.వి.ఆర్. అయ్యంగార్**.
- రాజ్యాంగ పరిషత్ ముఖ్య రాజ్యాంగ సలహాదారు (Friend, Guide & Philosopher) - **బి.ఎన్.రావు** (బర్మా రాజ్యాంగ రచనలో కూడా పాల్గొన్నారు).

## రాజ్యాంగ పరిషత్ కమిటీలు

- కేంద్ర అధికారాల, కేంద్ర రాజ్యాంగ, రాష్ట్రాలతో సంప్రదింపుల కమిటీల చైర్మన్ - **జవహర్లాల్ నెహ్రూ**.
- ప్రాథమిక హక్కులు, మైనారిటీల సలహా కమిటీ (అతిపెద్ద కమిటీ) & రాష్ట్రాల రాజ్యాంగాల కమిటీ చైర్మన్ - **సర్దార్ వల్లభాయి పటేల్**.
- ప్రాథమిక హక్కుల సబ్-కమిటీ - **జె.బి.కృపలాని** ; మైనారిటీల సబ్-కమిటీ - **హెచ్.సి.ముఖర్జీ**.
- రూల్స్ ఆఫ్ ప్రొసీజర్, సారథ్య (స్టీరింగ్), జాతీయ పతాక తాత్కాలిక కమిటీల చైర్మన్ - **డా. రాజేంద్రప్రసాద్**.
- ముసాయిదా కమిటీ (Drafting Committee) చైర్మన్ - **డా.బి.ఆర్. అంబేద్కర్** (ఏర్పాటు: 1947 ఆగస్టు 29).
- ముసాయిదా కమిటీ సభ్యుల సంఖ్య - **7 గురు (1 చైర్మన్ + 6 సభ్యులు)**.
- ముసాయిదా కమిటీలో 'లా' చదవకుండా ఉన్న ఏకైక సభ్యుడు - **టి.టి.కృష్ణమాచారి**.

## చారిత్రక తేదీలు & ఆమోదాలు

- జాతీయ జెండాను ఆమోదించిన తేదీ - **1947 జూలై 22**.
- కామన్వెల్త్ లో భారత సభ్యత్వాన్ని ఆమోదించినది - **1949 మే**.
- దేవనాగిరి లిపిలో హిందీని అధికార భాషగా ఆమోదించినది - **1949 సెప్టెంబర్ 14**.
- జాతీయ గీతం, జాతీయ గేయం ఆమోదించిన తేదీ - **1950 జనవరి 24**.
- డా. రాజేంద్రప్రసాద్ ను తొలి రాష్ట్రపతిగా ఎన్నుకున్నది - **1950 జనవరి 24**.
- రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీ - **1949 నవంబర్ 26** (ఆ రోజు 284 మంది సంతకాలు చేశారు).
- నవంబర్ 26 నాడే పౌరసత్వం, ఎన్నికలు, తాత్కాలిక పార్లమెంట్ లాంటివి అమలులోకి వచ్చాయి.
- రాజ్యాంగం పూర్తిగా అమలులోకి వచ్చిన తేదీ - **1950 జనవరి 26** (1929 కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ తీర్మానం జ్ఞాపకార్థం).
- రాజ్యాంగ దినోత్సవం / జాతీయ న్యాయ దినోత్సవం - **నవంబర్ 26** (2015లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా ప్రకటించారు).

## రాజ్యాంగ రచన పద్ధతులు & వాస్తవాలు (Fact Sheet)

- భారత రాజ్యాంగ రచనకు పట్టిన కాలం - **2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు**.
- రాజ్యాంగ పరిషత్ నిర్వహించిన సమావేశాలు - **మొత్తం 11 సమావేశాలు** (165 రోజులు పనిచేశారు).
- ఏ అంశాన్ని ఓటింగ్ ద్వారా కాకుండా **సమ్మతి (Consensus)** మరియు **సమన్వయం (Accommodation)** ద్వారా ఆమోదించారు.
- రాజ్యాంగ రచనకు పరిశీలించిన దేశాల రాజ్యాంగాలు - **60 దేశాలు**.
- రాజ్యాంగ రచనకు అయిన ఖర్చు - సుమారు **64 లక్షల రూపాయలు**.
- భారత డొమినియన్ కు రాజ్యాంగ పరిషత్ రెండు రకాలుగా పనిచేసింది: రాజ్యాంగ సభగా ఉన్నప్పుడు **రాజేంద్రప్రసాద్** అధ్యక్షత, శాసన సభగా (తాత్కాలిక పార్లమెంట్) ఉన్నప్పుడు **జి.వి.మౌలాంకర్** అధ్యక్షత వహించారు.
- మౌళిక రాజ్యాంగాన్ని ఇటాలిక్ శైలిలో చేతితో రాసినది (కాలిగ్రాఫర్) - **ప్రేమ్ బెహారి నారాయణ్ రైజాద**.

TelanganaWEB

- హిందీ వెర్షన్ కు కాలిగ్రఫీ చేసినది - **వసంత్ కృష్ణన్ వైద్య**.
- రాజ్యాంగ ప్రతికి నగిషీలు, అలంకరణలు చేసిన చిత్రకారులు - **నందలాల్ బోస్, బియోహార్ రామ్ మనోహర్ సిన్హా**.
- రాజ్యాంగ పరిషత్ అధికారిక చిహ్నం (Seal) - **ఏనుగు**.
- రాజ్యాంగ పరిషత్ లో అత్యధిక సవరణలు ప్రతిపాదించిన వ్యక్తి - **హెచ్.వి.కామత్**.
- మౌళిక రాజ్యాంగ ప్రతులను పాడవకుండా పార్లమెంట్ లైబ్రరీలో **హీలియం వాయువు నింపిన కేసుల్లో** భద్రపరిచారు.
- విమర్శలు: పరిషత్ ఒక 'ఒకే పార్టీ సంస్థ' అన్నది **గ్రాన్విల్ ఆస్టిన్**, హిందువుల సంస్థ అన్నది **లార్డ్ సైమన్**, డ్రాఫ్టింగ్ కమిటీని 'డ్రిఫ్టింగ్ (కాలయాపన) కమిటీ' అని కొందరు విమర్శించారు.

### 1947 తొలి స్వతంత్ర మంత్రివర్గం - ముఖ్యాంశాలు

- ప్రధాని & విదేశీ వ్యవహారాలు - **జవహర్లాల్ నెహ్రూ**.
- హోం & సమాచార శాఖ - **సర్దార్ వల్లభాయి పటేల్**.
- న్యాయ శాఖ - **డా. బి.ఆర్. అంబేద్కర్**.
- రక్షణ శాఖ - **బల్దేవ్ సింగ్**.
- విద్యా శాఖ - **అబుల్ కలాం ఆజాద్**.
- రైల్వే శాఖ - **డా. జాన్ మత్తయ్**.
- ఆరోగ్య శాఖ - **రాజ్ కుమారి అమృతాకౌర్**.
- ఆర్థిక శాఖ - **ఆర్.కె.షణ్ముగం శెట్టి**.

# Chapter 3 - రాజ్యాంగం - ప్రాథమిక అంశాలు

TelanganaWEB

### రాజ్యాంగం - ప్రాథమిక అంశాలు

- భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన తేదీ: **1949 నవంబర్ 26** (అమలులోకి వచ్చినది: **1950 జనవరి 26**).
- మినీ రాజ్యాంగం (Mini Constitution) అని ఏ సవరణను అంటారు: **42వ రాజ్యాంగ సవరణ**.
- రాజ్యాంగ మౌళిక స్వరూపం (Basic Structure) అనే భావనను సుప్రీంకోర్టు ప్రతిపాదించిన కేసు: **కేశవానంద భారతి కేసు (1973)**.

### 1. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం

- ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం: **భారత రాజ్యాంగం**. (అమెరికా-7, ఫ్రాన్స్-92, చైనా-138 నిబంధనలు).
- **1950లో రాజ్యాంగం:** 395 నిబంధనలు, 8 షెడ్యూళ్ళు, 22 భాగాలు.
- **ప్రస్తుతం రాజ్యాంగం:** 395 నిబంధనలు (సబ్ క్లాజులతో కలిపితే సుమారు 3000), 12 షెడ్యూళ్ళు, 25 భాగాలు.
- కొత్తగా చేర్చిన భాగాలు: **IV A, IX A, IX B & XIV A**. (తొలగించిన నిబంధనలు దాదాపు 20, చేర్చినవి 90).
- నిరంతరం మార్పులకు లోనవుతున్నందున భారత రాజ్యాంగాన్ని **'గతిశీలక రాజ్యాంగం' (Dynamic Constitution)** అంటారు.
- పరిమాణం దృష్ట్యా భారత రాజ్యాంగాన్ని ఐరావతంతో (Elephantine) పోల్చినది: **హెచ్.వి.కామత్**.
- న్యాయకోవిదుల ప్రభావం వల్ల రాజ్యాంగాన్ని 'న్యాయవాదుల స్వర్గం' (Pleaders Paradise) అన్నది: **ఐవర్ జెన్నింగ్స్**.

### 2. విభిన్న మూలాలు (అరువు మూట - Borrowed Constitution)

భారత రాజ్యాంగం సుమారు 60 దేశాల రాజ్యాంగాల ఆధారంగా రూపొందింది.

- **1935 భారత ప్రభుత్వ చట్టం (అతిముఖ్య ఆధారం/నకలు):** సమాఖ్య విధానం, గవర్నర్, ఫెడరల్ కోర్టు, పబ్లిక్ సర్వీస్ కమీషన్, అత్యవసర అంశాలు, 3 జాబితాలు.
- **బ్రిటన్:** పార్లమెంటరీ విధానం, సమన్యాయ పాలన, ఏక పౌరసత్వం, రిట్స్, ద్విసభా విధానం, ఏకీకృత న్యాయవ్యవస్థ, CAG.
- **అమెరికా:** ప్రాథమిక హక్కులు, న్యాయ సమీక్ష, స్వతంత్ర న్యాయవ్యవస్థ, రాష్ట్రపతి మహాభియోగ తీర్మానం, ప్రవేశిక, PIL, ఉపరాష్ట్రపతి పదవి.
- **ఐర్లాండ్:** ఆదేశిక సూత్రాలు, రాజ్యసభకు 12 మంది నామినేషన్, రాష్ట్రపతి ఎన్నిక విధానం.
- **కెనడా:** బలమైన కేంద్రం గల సమాఖ్య, అవశిష్ట అధికారాలు కేంద్రానికి, గవర్నర్ నియామకం, సుప్రీంకోర్టు సలహా పూర్వక పరిధి.
- **ఆస్ట్రేలియా:** ఉమ్మడి జాబితా, ఉభయసభల సంయుక్త సమావేశం, అంతర్రాష్ట్ర వ్యాపార స్వేచ్ఛ.
- **వైమార్ (జర్మనీ):** జాతీయ అత్యవసర పరిస్థితి (ఆ సమయంలో ప్రాథమిక హక్కుల రద్దు).
- **రష్యా:** ప్రాథమిక విధులు, పీఠికలో సామ్యవాద/సామాజిక/ఆర్థిక/రాజకీయ న్యాయ భావనలు.
- **ఫ్రాన్స్:** గణతంత్ర భావన, ప్రవేశికలో స్వేచ్ఛ-సమానత్వం-సౌభ్రాతృత్వం, ప్రొటెం స్పీకర్.
- **దక్షిణ ఆఫ్రికా:** రాజ్యాంగ సవరణ విధానం, రాజ్యసభ సభ్యుల ఎన్నిక.
- **జపాన్:** చట్టం నిర్దేశించిన పద్ధతి (Procedure established by law).
- **స్విట్జర్లాండ్:** మంత్రిమండలి సమిష్టి బాధ్యత.

## 3. పార్లమెంటరీ వ్యవస్థ & సమాఖ్య లక్షణాలు

- **పార్లమెంటరీ ప్రభుత్వం (వెస్ట్ మినిస్టర్ నమూనా):** వాస్తవ కార్యనిర్వాహకుడు ప్రధాని, నామమాత్రపు అధినేత రాష్ట్రపతి. మంత్రిమండలి లోక్ సభకు సమిష్టిగా బాధ్యత వహిస్తుంది.
- **దృఢ, అదృఢ సమ్మేళనం:** రాజ్యాంగాన్ని సవరించే విధానాన్ని ఆర్టికల్ 368 తెలుపుతుంది (ప్రత్యేక మెజారిటీ మరియు రాష్ట్రాల ఆమోదం).
- **సమాఖ్య వ్యవస్థ (ఏకకేంద్ర లక్షణాలతో):** రాజ్యాంగంలో 'సమాఖ్య' పదం లేదు. ఆర్టికల్ 1 ప్రకారం భారత్ "రాష్ట్రాల సముదాయం" (Union of States). దీని అర్థం రాష్ట్రాలకు విడిపోయే హక్కు లేదు.

TelanganaWEB

## 4. హక్కులు, సూత్రాలు & విధులు

- **ప్రాథమిక హక్కులు:** 3వ భాగం (ఆర్టికల్ 12-35). అమెరికా నుంచి గ్రహించారు. ప్రస్తుతం 6 హక్కులున్నాయి (44వ సవరణ ద్వారా ఆస్తిహక్కు తొలగింపు).
- **ఆదేశిక సూత్రాలు:** 4వ భాగం (ఆర్టికల్ 36-51). డా. అంబేద్కర్ వీటిని "నవీన లక్షణం" (Novel Feature) అన్నారు. సంక్షేమ రాజ్య స్థాపన వీటి లక్ష్యం. న్యాయసంరక్షణ లేదు.
- **ప్రాథమిక విధులు:** 4A భాగం (ఆర్టికల్ 51A). 42వ సవరణ (1976) ద్వారా స్వరణ్ సింగ్ కమిటీ సూచనతో చేర్చారు. మొదట 10, ప్రస్తుతం 11 విధులు (86వ సవరణ, 2002 ద్వారా).

## 5. న్యాయ, ఎన్నికల & ఇతర వ్యవస్థలు

- **స్వతంత్ర & ఏకీకృత న్యాయవ్యవస్థ:** పైనుంచి కిందకు సుప్రీంకోర్టు -> హైకోర్టు -> జిల్లా కోర్టులు. స్వతంత్ర ప్రతిపత్తి (అమెరికా), ఏకీకృత స్వభావం (బ్రిటన్).
- **న్యాయ సమీక్ష (Judicial Review):** ఆర్టికల్ 13 ద్వారా అంతర్లీనంగా కల్పించబడింది. రాజ్యాంగ విరుద్ధ చట్టాలను కొట్టివేసే అధికారం.
- **ఏక పౌరసత్వం:** బ్రిటన్ నుండి గ్రహించారు. జమ్మూకాశ్మీర్ విభజన తర్వాత దేశంలో ఎక్కడా ద్వంద్వ పౌరసత్వం లేదు.
- **అత్యవసర పరిస్థితులు:** 18వ భాగం. జాతీయ (352), రాష్ట్రపతి పాలన (356), ఆర్థిక (360).
- **సార్వత్రిక వయోజన ఓటు హక్కు:** ఆర్టికల్ 326. 61వ సవరణ (1988) ద్వారా ఓటు వయసు 21 నుంచి 18 ఏళ్లకు తగ్గింపు.

- **మూడంచెల ప్రభుత్వం:** కేంద్రం (5వ భాగం), రాష్ట్రం (6వ భాగం), స్థానిక ప్రభుత్వాలు (73, 74 సవరణల ద్వారా 9, 9A భాగాలు).
- **స్వతంత్ర వ్యవస్థలు:** CAG (ఆర్టికల్ 148 - ప్రజాధన సంరక్షణ), UPSC (315 - ప్రతిభ సంరక్షణ), ఎన్నికల సంఘం (324 - ప్రజాస్వామ్య సంరక్షణ), ఆర్థిక సంఘం (280).

## 6. రాజ్యాంగంపై విమర్శలు

- **అరువుమూట (Bag of Borrowings):** ఐవర్ జెన్నింగ్స్.
- **అందమైన అతుకుల బొంత (Patchwork):** గ్రాన్విల్ ఆస్టిన్.
- **1935 చట్టం నకలు / ఫోటో కాపీ:** పి.ఆర్.దేశముఖ్ & ఇతరులు.
- **భారతీయేతర రాజ్యాంగం:** కె. హనుమంతయ్య (సితార్ బదులు ఇంగ్లీష్ బ్యాండ్ దక్కిందన్నారు).
- **Oligarchy (కొద్దిమంది పాలన):** గ్రాన్విల్ ఆస్టిన్ (నెహ్రూ, పటేల్, ఆజాద్, ప్రసాద్ ల ఆధిపత్యం వల్ల).
- **న్యాయవాదుల స్వర్గం:** ఐవర్ జెన్నింగ్స్.

## 7. షెడ్యూల్స్ (TEARS OF OLD PM Trick)

- **షెడ్యూల్ 1 (T-Territory):** రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పేర్లు, విస్తరణ.
- **షెడ్యూల్ 2 (E-Emoluments):** రాష్ట్రపతి, గవర్నర్, కోర్టు జడ్జీలు, కాగ్ తదితరుల జీతభత్యాలు.
- **షెడ్యూల్ 3 (A-Affirmations/Oaths):** ప్రమాణ స్వీకారాలు (రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతివి ఇందులో లేవు).
- **షెడ్యూల్ 4 (R-Rajyasabha):** రాజ్యసభలో రాష్ట్రాల సీట్ల కేటాయింపు.
- **షెడ్యూల్ 5 (S-Scheduled Areas):** షెడ్యూల్డ్ & గిరిజన ప్రాంతాల పాలన.
- **షెడ్యూల్ 6 (O-Other Tribal Areas):** అస్సాం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం గిరిజన పాలన.
- **షెడ్యూల్ 7 (F-Federal Structure):** 3 జాబితాలు (కేంద్ర-98, రాష్ట్ర-59, ఉమ్మడి-52 అంశాలు).
- **షెడ్యూల్ 8 (O-Official Languages):** 22 అధికార భాషలు. (ఇంగ్లీష్ ఇందులో లేదు).
- **షెడ్యూల్ 9 (L-Land Reforms):** భూసంస్కరణలు. (1వ సవరణ 1951 ద్వారా చేర్పు). (I.R. కోయెలో కేసు తర్వాత ఇది న్యాయసమీక్ష పరిధిలోకి వచ్చింది).
- **షెడ్యూల్ 10 (D-Defection):** పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం. (52వ సవరణ 1985).
- **షెడ్యూల్ 11 (P-Panchayats):** గ్రామ పంచాయతీలు - 29 విధులు. (73వ సవరణ 1992).
- **షెడ్యూల్ 12 (M-Municipalities):** మున్సిపాలిటీలు - 18 విధులు. (74వ సవరణ 1992).
- **భాషల సవరణలు:** 21వ సవరణ (సింధి), 71వ సవరణ (కొంకణి, మణిపురి, నేపాలి), 92వ సవరణ (బోడో, డోగ్రి, మైథిలి, సంతాలి).

## 8. భాగాలు (Parts) - ముఖ్యమైనవి

- అతిపెద్ద భాగం: **Vవ భాగం** (కేంద్ర ప్రభుత్వం).
- అతిచిన్న భాగాలు: **IV A** (ప్రాథమిక విధులు), **XX** (రాజ్యాంగ సవరణ).
- తొలగించబడిన భాగం: **VIIవ భాగం** (7వ సవరణ 1956 ద్వారా).
- **ట్రిక్:** U Can Fly Directly From US To UP to Meet Child of Shyam and Ram... (U-Union, C-Citizenship, F-FRs, D-DPSP, F-FDs, U-Union Govt, S-State Govt మొదలైనవి).

Follow TelanganaWEB to get the premium content helpful Competitive exam preparation